www.prajasakti.com
# ప్రజాశక్తి
శనివారం 9 సెప్టెంబర్ 2023
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు



## ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

**ప్రజాశక్తి-నెల్లూరు:** పోలీసు శాఖలో శారీరక దారుఢ్యంతో పాటు ఆరోగ్యం ఎంతో అవసరమని ఎస్ పి డాక్టర్ కె తిరుమలేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాష్ట్ర గౌరవ డి.జి.పి. ఆదేశాల మేరకు పోలీసు పెరేడ్ గ్రౌండ్ లో పోలీసు కవాతు ను వీక్షించి, పోలీసు సంక్షేమ దివస్ ను వీక్షించారు. ముందుగా పోలీసు అధికారులు, సిబ్బంది (సివిల్, ఎ.ఆర్. హోంగార్డ్స్) నిర్వహించిన గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అనంతరం పెరేడ్ గ్రౌండ్ లో సిబ్బంది సమస్యలను పరిష్కరించు "డమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం సిబ్బందితో ముఖాముఖిగా మాట్లాడి తగిన అర్జీలను స్వయంగా స్వీకరించి, నిశితంగా పరిశీలించారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి.(అడ్మిన్),(ఎ ఆర్), ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్పి

# సమస్యల పరిష్కారమే ధ్యేయం

**ప్రజాశక్తి-నెల్లూరు**

ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా నిర్వహించు చున్న జగనన్నకు చెబుదాం, గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో వచ్చిన రెవెన్యూ పరమైన అర్జీలను పరిష్కరించుటకు అధికార యంత్రాంగం అన్ని విధాలా కృషి చేయాలని కలెక్టర్ ఎం. హరి నారాయణన్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ఆత్మకూరు నియోజకవర్గంలోని ప్రజల అర్జీలపై శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి తో కలిసి కలెక్టర్, ఆర్డిఒ, తహశీల్దార్లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వివిధ రకాలైన సమస్య లను పూర్తిస్థాయిలో పరిష్కరించేందుకు ఇటు వంటి సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయా లను ఏమేరకు అమలు చేశారో మండలాల వారీగా సమీక్షిం చారు. నిర్దేశించిన వ్యవధిలోపు అన్ని సమస్యలను పరిష్కరించాలన్నారు. నోష నల్ ఖాతాలను ప్రారం భించు టకు ప్రతిపాదనలు తయారు చేయడం, సాదాబైనామా గురించి సంబంధిత అర్జీదారునికి వివరంగా తెలియజేయడం ముఖ్యమన్నారు. మ్యుటేషన్స్ గురించి వచ్చే అర్జీలను సరైన కారణం లేకుండా తిరస్కరించడం తగదన్నారు. ప్రజల అవసరా లను తీర్చడంలో బాధ్యతగా పనిచేయా లన్నారు. అదేవిధంగా సచివాలయాల వారీగా రైస్ కార్డులో ఆధార్ తప్పుగా ఉన్న వాటిని గుర్తించి వాటిని పరిష్క రించుటకు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. అదేవిధంగా సాగుబడిలో ఉన్న భూమికి అర్హతల మేరకు పట్టాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. భూ సంబంధ సమస్యలు పరిష్కరించే క్రమంలో క్షేత్ర స్థాయిలో పర్యటించాలన్నారు. ఆత్మకూరు శాసన సభ్యులు విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక సమీక్షా సమావేశాలు నిర్వహిస్తున్న కలెక్టర్ అభినందిస్తూ రాబోయే మూడు నెలల్లో రెవెన్యూ పరమైన సమస్య లన్నింటినీ పరిష్కరించాలని కోరారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాద్, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ, ఆత్మకూరు ఆర్డిఓ కరుణ కుమారి, జిల్లా ల్యాండ్ సర్వే సెటిల్మెంట్ అధికారి హనుమాన్ ప్రసాద్, వివిధ మండలాల తహశీల్దార్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ఎం.హరినారాయణన్

## రూరల్ నుంచే పోటీ చేస్తున్నా.. కావలికి వెళ్లే ప్రసక్తే లేదు..

**ప్రజాశక్తి-నెల్లూరు:** రూరల్ నియోజకవర్గం నుంచి రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తాను పోటీ చేయడం ఖాయమని కొంతమంది దీనిపై అవాస్తవ ప్రచారాలు చేస్తున్నారని నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూరల్ నుంచి తాను పోటీ చేయనని కొంతమంది కావాలని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని ఇటువంటివి మానుకోవాలని హితవు పలికారు కావలి నుంచి తాను పోటీ చేసే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 17వ డివిజన్ కార్పొరేటర్ పేనేటి సుధాకర్, కోడూరు కమలాకర్ రెడ్డి, కాకుపల్లి సునీల్, శ్రీధర్ ,నరసింహారావు, డివిజన్ నాయకులు పాశం శ్రీనివాసులు, చెంచురామయ్య, పురుషోత్తం, బెజవాడ మేఘనాథ్ సింగ్, పాల్గొన్నారు

## మామిడి మొక్కలు పంపిణీ

**ప్రజాశక్తి-బుచ్చిరెడ్డిపాలెం**

మండలంలోని వవ్వేరు గ్రామానికి చెందిన కోవూరు వెంకటక్రిష్ణయ్య అనే రైతుకు ఎకరా పొలం ప్రకృతి వ్యవసాయం ద్వారా పంటలు పండించే విధానంలో భాగంగా సినార్డ్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకులు జవహార్ సార్ ద్వారా పండ్ల మొక్కలు పంపిణీ చేశారు. ఈకార్యక్రమాన్ని శుక్రవారం చేపట్టారు. ఈ సందర్భంగా సినార్డ్ అధికారి సబ్జక్టు మ్యాటర్ స్పెసలిస్ట్ మొబీనా, ప్రాజెక్టు మేనేజర్ ప్రవళిక మాట్లాడుతూ పండ్ల మొక్కలు కాపునకు వచ్చే దాకా రైతుకు ఆదాయం సమకూర్చే విధంగా పండ్ల మొక్కలు మధ్యలో అంతర పంటగా కూరగాయలు వేసి ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించి తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాం వచ్చే విధంగా చేయడం జరుగుతుందన్నారు. సినార్డ్ సంస్థ ఈ విధంగా జిల్లాలోని 9 మండలాల్లో ఎస్సి, ఎస్టి రైతులకు ప్రకతి వ్యవసాయం పై శిక్షణను అందించి ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రథమ చికిత్సతోనే ప్రాణాలను కాపాడవచ్చు

**ప్రజాశక్తి నెల్లూరు:** ప్రమాదంలో గాయపడిన వారికి, తీవ్ర అనారోగ్యానికి గురైన వారికి ప్రథమ చికిత్సలు నిర్వహించడం వల్లనే ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడడం సాధ్యమవుతుందని డాక్టర్ బి.కష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం వరల్డ్ ఫస్ట్ ఎయిడ్ డే ని పురస్కరించుకుని జిల్లా యువజన సంక్షేమ శాఖ. సెట్నెల్, కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ ప్రథమ చికిత్స దినోత్సవాన్ని పురస్కరించుకొని బుజ బుజ నెల్లూరులోని డి.వి.ఎస్.ఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రథమ చికిత్స పై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి జి.జి.హెచ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.కష్ణమూర్తి పాల్గొని మాట్లాడారు. ప్రథమ చికిత్స ఆవశ్యకతపై విద్యార్థి దశ నుంచే అవగాహన కలిగి ఉన్నట్లయితే, హఠాత్తుగా సంభవించే ప్రమాదాలు వల్ల ప్రజలు గాయపడి అస్వస్థకు గురైనప్పుడు చికిత్స చేసి దాని తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుందన్నారు. ప్రథమ చికిత్స ద్వారా ప్రాణాలు ఎక్కువ శాతం కాపాడే అవకాశం ఉంటుందన్నారు. దీనిని దష్టిలో ఉంచుకొని సకాలంలో స్పందించాలన్నారు. అత్యవసర వైద్య సాయం, ప్రాణాలు కాపాడే అపురూపమైన సాయం అని పేర్కొన్నారు. ప్రమాదం జరిగినప్పుడు బాధితులకు అందజేసే చిన్న సాయంతో వారి నిండు జీవితాలను నిలబెట్టుకోచ్చని తెలిపారు. ప్రమాదాల కారణంగా వేల సంఖ్యలో ప్రాణాలు విడుస్తున్నారన్నారు. ప్రథమ చికిత్స అనేది ఓ నైపుణ్యత మాత్రమేనని, ఇది చేసేందుకు వైద్యులే కానవసరం లేదన్నారు. ఏ ప్రమాదానికి ఎలా స్పందించాలో తెలిస్తే ప్రతి ఒక్కరూ ఫస్ట్ ఎయిడ్ డాక్టర్లేనన్నారు. వివిధ రకాల ప్రమాదాల సందర్భంలో ప్రథమ చికిత్స ఎలా అందించాలో విద్యార్థులు అవగాహన కలిగి ఉండి, బాధితులకు ప్రథమ చికిత్స అందించి, వారికి మెరుగైన వైద్యం కోసం సమీపంలోని అన్ని వసతులు ఉన్న వైద్యశాలకు తరలించి ప్రాణాలు నిలబెట్టాలని సూచించారు. కార్యక్రమంలో సెట్నేల్ మేనేజర్ బి.శ్రీనివాస్, సూపర్నెంట్ అబ్దుల్ గయాజ్, పి.హెచ్.పి జిల్లా నాయకులు శాఖవరపు వేణుగోపాల్, జి.శేషయ్య, పాఠశాల హెచ్ఎం జాకీరా ఖానం, సెట్నల్ సిబ్బంది యం. బ్రహ్మయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డాక్టర్ బి.కష్ణమూర్తి

# డాక్టర్ రాజారావుకు నివాళులు

**ప్రజాశక్తి-నెల్లూరు**

నగరంలోని పుచ్చలపల్లి రామచంద్ర రెడ్డి భవన్లో డాక్టర్ గరికపాటి రాజారావు 60వ వర్ధంతి కార్య క్రమం నిర్వహించారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజానాట్య మండలి నగర అధ్య క్షులు డాక్టర్ శ్రీధర్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా గరికపాటి రాజారావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భ ంగా ప్రజానాట్యం సీనియర్ నాయ కులు పి విజయ్ కుమార్ మాట్లాడుతూ డాక్టర్ రాజారావు ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ,మాభూమి, నాటకాన్ని నలు దిశలకు ప్రజా ఉద్యమాలకు ప్రజా చైతన్యం పెంచేందుకు అనేక ప్రదర్శనలు విజయ వంతంగా నడిపించారన్నారు. గరికపాటి రాజా రావుకు పుచ్చలపల్లి రామ చంద్రా రెడ్డి వైద్య కళాశాలలో పరిచయంతో వామపక్ష ఉద్యమం వైపు నకు తీసుకు రావడనికి కషి చేశా రన్నారు. ప్రజా నాట్యా మం డలి నిర్మాణంలో రాజారావు సినీ కళాకారులను కూడ గట్టడంలో కషి చేశారన్నారు. ఆ క్రమంలో సినీ నటులు జమున, అల్లు రామ లింగయ్య, నాగ భూషణం, గుమ్మడి కుటుంబరావు లను అభ్యుదయ వైపు నడిపించారన్నారు. రాజారావు డాక్టర్ అయిన తర్వాత రాజమండ్రి నుండి కష్ణా జిల్లాలోని పోరంకి గ్రామంలో నిరుపేదలకు అతి తక్కువ ఖర్చుతో వైద్య సేవలు అందించే అంతేకా కుండా తన సంపాదనతో వైద్యం కోసం వచ్చిన వారికి మం దులు, పండ్లు, ఛార్జీలు ఇచ్చి పంపే వారన్నారు. అలాంటి జన హదయ నేత రాజారావు ఆశయాలను ప్రజా నాట్యమండలి కార్యకర్తలు గా ముందుకు తీసుకు పోవాలని కోరారు. కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి గండవరపు శేషయ్య ,తిరుపాలు, వేణు ,చలంచర్ల వెంకట రత్తయ్య ,సూరిబాబు కన్న య్య ,శంకరయ్య, సురేష్ ప్రజానాట్య మండలి కళాకా రులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న పిఎన్ఎం నాయకులు

# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

**ప్రజాశక్తి నెల్లూరు**

రూరల్ నియోజకవర్గంలో జరుగుతోన్న అభివద్ధి కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం కార్పొరేషన్ పరిధిలోని 17వ డివిజన్ వడ్డిపాలెంలో అభివద్ధి కార్యక్రమాలకు పార్లమెంట్ సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి శంకుస్థాపన చేశారు. వడ్డిపాలెం గ్రామంలో ఇటీవల ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో స్థానిక ప్రజల విజ్ఞప్తులను దష్టిలో ఉంచుకొని డివిజన్ లో అవసరమైన ప్రాంతంలో అభివద్ధి నిర్మాణ పనులకు నిధులు మంజూరు చేశారు. ఇందులో భాగంగా 17వ డివిజన్ వడ్డిపాలెంలో సైడ్ డ్రెయిన్, కల్వర్టు, సిమెంట్ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు. రూరల్ నియోజకవర్గంలో ప్రభుత్వం వచ్చిన నాటి నుండి నేటి వరకు అభివద్ధి సంక్షేమ కార్యక్రమాలు సమాన రీతిలో జరుగుతున్నాయని తెలిపారు. రూరల్ నియోజకవర్గానికి సంబంధించి అభివద్ధి కార్యక్రమాల అమలు విషయంలో ఎటువంటి రాజీ పడే ప్రసక్తి లేదన్నారు. రూరల్ అభివద్ధికి కట్టుబడి ఉన్నానని, పార్లమెంటు, జిల్లా పరిషత్, రాష్ట్ర ప్రభుత్వం నిధులను అత్యధిక స్థాయిలో మంజూరు చేయించి జిల్లాలో అభివద్ధి విషయంలో నంబర్ వన్ స్థాయిలో ఉంచుతానని పేర్కొన్నారు. రూరల్ ప్రాంతంలో మరో 40 కోట్ల రూపాయల నిధులు వెచ్చించి అభివద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ప్రకటించారు.

## విగ్రహ ప్రతిష్ట

**ప్రజాశక్తి-ఉలవపాడు**

మండలంలోని కొల్లూరుపాడు గ్రామంలో శుక్రవారం శ్రీ గంగమ్మ మహా లక్ష్మమ్మ సమేత పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కందుకూరు నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పోతుల రామారావు, తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు ఇంటూరి రాజేష్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారి వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలున్నారు.

## పనితీరు మార్చుకోకపోతే చర్యలు

**ప్రజాశక్తి-నెల్లూరు:** ఎపిఎస్పిడిసిఎల్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడు తున్న జీఐఎస్ సర్వే(వ్యవసాయ విద్యుత్ సర్వీస్ ల ట్రాన్స్ఫార్మర్స్ లైన్స్ ను, సర్వీసు లను జియో ట్యాగింగ్ చేయడం) లో చాల వెనుకబడి ఉన్నామని, పనితీరు మార్చుకోకపోతే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్ఇ. బి. వెంకట సుబ్బయ్య సిబ్బందిని హెచ్చరించారు. శుక్రవారంవిద్యుత్ భవన్ లో ఆయన జిల్లాలోని ఎగ్జిక్యూ టివ్ ఇంజినీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్స్ ,అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఇ మాట్లాడుతూ జిల్లా నే వెనుకబడి ఉందని, ఇది జిల్లాకు, అధికారులకు ఎంతో సిగ్గుచేటు అన్నారు.మరో15 రోజులలో ప్రతి అధికారి మెరుగుగా పనిచేసి జి ఐ ఎస్ సర్వే ని పూర్తిచేయాలని తెలిపారు.జిల్లాలో 79 సెక్షన్స్ ఉన్నాయని ఏ.ఈ. లు వారి సెక్షన్స్ లో ఎటువంటి పనిచేయాలన్న అందుకు అవసరమైన విద్యుత్ పరికరాలను తెలుపుతూ అంచనా వేస్తు ఎస్టిమేట్ తయారు చేయాలన్నారు.ఈ ఎస్టిమేట్ ను డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ లు ఆమోదించాక జిల్లా స్టోర్స్ నుండి మెటీరియల్ తీసుకొని పనులు పూర్తి చేయాలన్నారు. చాల సెక్షన్స్ లో క్లోజ్ చేయకుండా పెండింగ్ లో ఉన్నాయని వెంటనే వాటిని క్లోజ్ చేయాలని ఆదేశాలు జారీచేశారు.జగనన్న కాలనీస్ లలో బోర్ వెల్స్ సర్వీసెస్ గృహ సర్వీసెస్ వెంటనే మంజూరు చేయాలని తెలిపారు. ఎక్కడ అలసత్వం చేయొద్దన్నారు. మెటీరియల్ స్టోర్స్ లో అందుబాటులో ఉందని అధికారులు డ్రా చేసుకుని పనులు వెంటనే చేపించాలని లేనిచో సంబంధిత అధికారులకు షోకాజ్ నోటీసు లు జారిచేయడం జరుగుతుందని హెచ్చరించారు.సిబ్బంది ప్రతి ఒక్కరూ సేఫ్టీ కిట్స్ ధరించి విద్యుత్ పనులను చేయాలని, ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసుకు సేఫ్టీ కిట్స్ ఇచ్చి ఉన్నామని తెలిపారు. సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బెనర్జీ పాల్గొన్నారు.

ఎస్ఇ వెంకటసుబ్బయ్య

## సచివాలయాల్లో కమిషనర్ తనిఖీ

**ప్రజాశక్తి-నెల్లూరు:** నగరంలోని పలు సచివాలయాలను కమిషనర్ వికాస్ మర్మత్ తనిఖీ చేశారు. శుక్రవారం స్థానిక 49/1 దోర్నాల వీధి, 50/3 టెంకాయల వీధి, 50/1 ఖాజీ పేట, 50/2 కామాక్షి నగర్ కట్ట వార్డు సచివాలయాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సచివాలయాలలోని ఇన్స్పెక్షన్ రిజిష్టరు, నోటీసు బోర్డు, హాజరు రిజిస్టరు, స్పందన రిజిష్టరులతో పాటు వివిధ సంక్షేమ పథకాల రికార్డులను పరిశీలించారు. సచివాలయం పరిధిలో నిర్దేశించిన కార్యక్రమాల్లో ఏలాంటి పెండింగులు ఉంచరాదని కార్యదర్శులకు స్పష్టం చేశారు. సచివాలయాల పరిధిలోని ప్రజలకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో అందిస్తున్న ఉచిత వైద్యం, మందుల పంపిణీ, రక్త పరీక్షలు తదితర సేవలపై అవగాహన కల్పించాల న్నారు. సచివాలయాలలో పెండింగులోని సేవలను గడువులోపు పూర్తి చేయాలని, సాంకేతిక అంశాలపై కార్యాలయం నుంచి నేరుగా సూచనలు పొందాలని కార్యదర్శులకు సూచించారు. ఎస్.డి.జి సర్వే, భూహక్కు సర్వే, ఎ.పి సేవా పోర్టల్ అంశాలపై ప్రత్యేక దష్టి సారించి, సూచించిన యాక్షన్ ప్లాన్ ను అమలు చేయాలన్నారు. అదేవిధంగా స్పందన, జగనన్నకు చెబుదాం ఫిర్యాదులు, నాడు - నేడు పనుల పురోగతి, ఆస్తి పన్ను, యూజర్ ఛార్జీల వసూళ్లను సచివాలయ కార్యదర్శులు వేగవంతం చేయాలని సూచించారు. ప్రజలకు అందించే సేవల్లో నిబద్ధత పాటించాలని, తమకు నిర్దేశించిన పన్నుల వసూళ్ల లక్ష్యాలను గడువులోపు అందుకోవాలని సూచించారు. జగనన్న కాలనీ లే అవుట్ల నిర్మాణం పనులను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని అమెనిటీస్ కార్యదర్శులను ఆదేశించారు.అనంతరం స్థానిక బాలాజీ నగర్ ప్రాంతంలోని స్పందన ఫిర్యాదును కమిషనర్ పరిశీలించి, పరిష్కారానికి అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమాల్లో నగర పాలక సంస్థ వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కమిషనర్

కరపత్రాలు పంచుతున్న కోటంరెడ్డ

## వైసిపిపై టిడిపి ధ్వజం

**ప్రజాశక్తి నెల్లూరు:** వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఓ ఫెయిల్యూర్ ముఖ్యమంత్రి అని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. అభివద్ధి చేయడం చేతగాని వ్యక్తిగా జగన్ చరిత్రలో నిలిచిపోయారనీ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో బాగంగా ఆయన శుక్రవారం 3,53, 54 డివిజన్లలో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులతో ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వంలో అందిన లబ్ధి గురించి తెలుసుకున్న ఆయన వైసీపీ చేస్తున్న అరాచకాలను, ఎమ్మెల్యే అనిల్ అవినీతి గురించి వివరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. ప్రపంచ స్థాయిలో హైదరాబాదుకు ఓ గుర్తింపు తీసుకొచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రానికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించామన్నారు. వైసీపీ అధికారంలో కి వచ్చిన తర్వాత ఉన్న పరిశ్రమలు అన్నీ పక్క రాష్ట్రాలకు తరలి వెళ్తున్నాయని మండిపడ్డారు. చంద్రబాబు ఉంటేనే అభివద్ధి సాధ్యమని ప్రజల్లో బావన ఏర్పడిందని.. వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.. నారాయణ నీ గెలిపిస్తే నగరం అభివద్ధి జరుగుతుందన్నారు.. అభివద్ధి.. సంక్షేమమే తన లక్ష్యమని చెబుతున్న చంద్రబాబు నాయుడ్ని ప్రతి ఒక్కరూ ఆశీర్వదించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మామిడాల మధు, జహీర్, సుధీర్, రమణయ్య, శ్రీలక్ష్మీ, గోవర్ధన్,చంద్ర,సురేష్,నారాయణ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## విజిలెన్స్ అధికారుల దాడులు

**ప్రజాశక్తి-గుడ్లూరు:** విద్యుత్ విజిలెన్స్ అధికారులు మండలంలోని 29 గ్రామాల్లో శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. విద్యుత్తు మీటర్లు లేకుండానే కొంతమంది విద్యుత్ చౌర్యానికి పాల్పడినట్లు విద్యుత్తు మీటర్లు ఉన్న సామర్థ్యానికి మించి అదనంగా విద్యుత్తు వినియోగించిన వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. జిల్లా పరిధిలోని విద్యుత్ అధికారులు 29 టీములుగా ఏర్పడి 29 గ్రామాల్లో తనిఖీలు నిర్వహించి 62 మంది పై కేసు నమోదు చేశారు. అక్రమంగా విద్యుత్తు వాడుకున్న వారి దగ్గర నుంచి రూ.28,400 అపరాధ రుసుం కింద వసూలు చేశారు. విద్యుత్తు ఇంజినీరు తోట శ్రీనివాసరావు, అత్తంటి వీరయ్య, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరు టిఎం రాఘవేందర్ రావు,సింగరాయకొండ డిప్యూటీ ఇంజినీరు పి యుగంధర్ ,కందుకూరు డివిజన్ పరిధిలోని ఏఈలు సాంబశివరావు, మధుబాబు, రమేష్ బాబు, నరసింహ , శ్రీనివాసరావు, కోటయ్య, మౌలాలి ఖాన్ స్థానిక విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.


బిల్లులను పరిశీలిస్తున్న అధికారులు

## ఎంఎల్ఎ ప్రత్యేక పూజలు

**ప్రజాశక్తి-ఉలవపాడు:** మండలంలోని కొల్లూరుపాడు గ్రామంలో శ్రీ శ్రీ గంగమ్మ మహాలక్ష్మమ్మ సమేత పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ప్రత్యే అతిధిగా కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు మానుగుంట మహీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట వైసిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## వ్యవసాయ సలహా మండలి సమావేశం

**ప్రజాశక్తి-కందుకూరు:** మండల వ్యవసాయాధికారి కార్యాలయంలో వ్యవసాయాధికారి వి.రాము అధ్వర్యంలో మండల స్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలో రాము వ ూ ట్లా డు తూ రైతులందరూ ఖరీఫ్ లో సాగు చేసిన పంటలను సంబంధిత రైతు భరోసా కేంద్రాలలో పంట నమోదు చేసుకొని ఇకెవెసి చేసుకోవాలని కోరారు. పిఎం కిసాన్ భూమిని ఆధార్ తో అనుసం ధానం చేసుకొని ఇకెవైసి చేసుకో వాలని, కౌలు రైతులు తప్పనిసరిగా కౌలు కార్డులు తీసుకొని రైతు భరోసా కేంద్రాలలో నమోదు చేసుకోవాలని కోరారు,కార్యక్రమంలో ఎపిసిఎన్ఎఫ్ ప్రకతి వ్యవసాయ అధికారులు వి సునీత,పి మాధవ, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## భోజన ప్యాకెట్లు అందజేత

**ప్రజాశక్తి-కందుకూరు:** ఐ.ఎఫ్.సి ఫౌండేషన్ కందుకూరు వారి ఆధ్వర్యంలో శుక్రవారం దాతల సహా యంతో ఏ ద వా రి కో స ం కందుకూరులో నిస్సహా యులైన వారిని గుర్తించి వారికి భోజనాల ప్యాకెట్లు అందజేశారు.ప్రతి ఒక్కరూ తమ సామాజిక బాధ్యతగా పేదవారికి సహాయం అందిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని ఫౌండేషన్ సెక్రెటరీ షంషేర్ అన్నారు.కార్యక్రమంలో ప్రెసిడెంట్ సాజిద్,ట్రజరర్ హఫీజ్,ఇన్ఛార్జ్ అయూబ్ ఖాన్ పఠాన్, షంషుద్దీన్ పాల్గొన్నారు.



## లోకేష్ని కలిసిన ఇంటూరి

**ప్రజాశక్తి-కందుకూరు:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రాజోలు నియోజకవర్గం లో జరుగుతుంది. క్యాంప్ సైట్ వద్ద నారా లోకేష్ని కందుకూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు.. అనంతరం ప్రారం భమైన పాదయాత్రలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలు కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో నాదెళ్ల వెంకట సుబ్బారావు, వడ్డెళ్ళ రవిచంద్ర,, షేక్ సలాం, మోదేపల్లి రమేష్ పాల్గొన్నారు.

# క్రిటికల్ కేర్ హెచ్ఐవి కేసులో విజయం

**ప్రజాశక్తి-నెల్లూరు**

చెన్నయ్లోని ప్రముఖ సూపర్-స్పెషాలిటీ హాస్పిటల్ - ప్రశాంత్ హాస్పిటల్స్ వైద్య బందం జిల్లాకు చెందిన 33 ఏళ్ల హెచ్ఐవి పురుష రోగికి విజయవంతంగా చికిత్స నిర్వహించారు. శుక్రవారం నగరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ వైద్యశాల డాక్టర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రోగి తీవ్రమైన శ్వాసకోశ సమస్యలను ఎదుర్కోవడంతో పాటుగా అనేక ప్రాణాంతక సమస్యలనూ ఎదుర్కొంటూ వైద్యం కోసం తమ వైద్యశాలకు వచ్చారన్నారు. తమ వైద్యశాలల్లో నిపుణులైన వైద్య బందం సంరక్షణలో అతను కోలుకున్నాడు. ఇది అత్యంత క్లిష్టమైన ఆరోగ్య సమస్యలకు సైతం నైపుణ్యం తో కూడిన వైద్య చికిత్సలను అందించడం లో ప్రశాంత్ హాస్పిటల్స్ సామర్థ్యం నిరూపించుకుందన్నారు. రోగి ట్రాకియోస్టోమీ, బ్రోంకోస్కోపీ, హై-ఎండ్ కాంబినేషన్ యాంటీబయాటిక్స్ రక్తమార్పిడులతో సహా ఖచ్చితమైన పర్యవేక్షణ తగిన చికిత్స అవసరమని డాక్టర్లు నిర్ధారించారన్నారు.ప్రశాంత్ హాస్పిటల్స్లోని క్రిటికల్ కేర్ స్పెషలిస్ట్ డాక్టర్ అజిత్ కుమార్, చెన్నైలోని ప్రశాంత్ హాస్పిటల్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ జి. ప్రశాంత్ కష్ణ, వైద్య బందం అంకితభావాన్ని మెచ్చుకుంటూ, "ఈ వైద్యపరమైన పురోగతిని సాధించినందుకు మా నిపుణుల బందాన్ని అభినందిస్తున్నాని తెలిపారు. ప్రముఖ సూపర్-స్పెషాలిటీ హెల్త్కేర్ గ్రూప్గా, తాము నిర్వహణలో నైపుణ్యం కలిగి ఉన్నామని చెప్పారు. మల్టీ డిసిప్లీనరీ విధానంతో సంక్లిష్టమైన విధానాలు, అత్యాధునిక సాంకేతికతను కలుపుకొని, సకాలంలో రోగనిర్ధారణ తగిన నాణ్యమైన వైద్య జోక్యాలను అందించడానికి తాము బలమైన నిబద్ధతను కొనసాగి స్తామన్నారు. ప్రాణాలను రక్షించడంలో ప్రశాంత్ హాస్పిటల్స్ విజయ వంతమైన పరంపరను కొనసాగించడానికి కీలకమైన అంశాలుగా నిరూపించబడ్డయని తెలిపారు.

# ఆరోగ్యమే పోషణ్‌మహా లక్ష్యం

**ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు**

బాలింతలు, గర్భిణులు, తల్లి బిడ్డల ఆరోగ్యమే పోషణ్ మహా కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అడిషనల్ చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ (ఏసిడిపిఓ) రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని వరిగొండ బిట్-1 అంగన్వాడీ కేంద్రంలో పోషణ్ మహా కార్యక్రమం జరిగింది. సూపర్ వైజర్ రంగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో రాజ్యలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోషణ లోపం వలన పుట్టబోయే బిడ్డలు అంగవై కల్యంత రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు పోషకాహారాన్ని పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రతీ రోజూ ఐరన్ మాత్రలు, ప్రతినెలా నెల బరువు పర్యవేక్షణ, పోషణ ఆరోగ్యం శుభ్రత, సంరక్షణలపై అవగా హన కలిగిస్తున్నట్లు పేర్కొన్నారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువ లు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు అందుబాటులో లభించే మునగాకు, కరివేపాకు, ఆకుకూరలతో పాటు అంగన్వాడీ కేంద్రాల్లో పంపిణీ చేస్తున్న గుడ్లు, పాలు, వైఎస్ఆర్ కిట్లు, బియ్యం, పప్పులు, నూనె వినియోగించు కోవాలన్నారు. అంతేకా కుండా గర్భిణులు, బాలింతల్లో హెచ్.బి పెరగాలంటే ప్రతిరోజూ ఐరన్, కాల్షి యం మాత్రలు క్రమం తప్పకుండా వాడాలని సూచించారు. ఈ మేరకు రాష్ట్ర ప్ర భుత్వం అంగ న్వాడి సేవ కేం ద్రాల ద్వారా అందిస్తున్న పోష కాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, వత్సలమ్మ, సునీత, భవాని, సహాయకురాలు సుజాత పాల్గొన్నారు.

టిపి గూడూరులో

పొదలకూరులో

**పొదలకూరు**

మండలంలోని మొగళ్లూరు పంచాయతీ లో శుక్రవారం పోషణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ సూపర్వైజర్ ఎం.జ్యోతిలక్ష్మి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ మాస ఉత్సవాలు సెప్టెంబర్ ఒకటో తేదీ నుండి 30 తేదీ వరకు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గర్భిణులు, బాలింతలు, ఆరు సంవత్సరాల లోపు పిల్లలు పాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా పౌష్టికాహారం, రక్తహీనత గురించి వివరించారు.కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడీ టీచర్లు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఒవెల్'లో మెగా సైన్స్ లాంచర్ ప్రోగ్రాం

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని 11వ డివిజన్ సరస్వతి నగర్లో ఉన్న ఒవెల్ స్కూల్లో మెగా సైన్స్ లాంచర్ ప్రోగ్రాం–1 గెలాక్సీ ఎక్స్పో 2023–24 ప్రోగ్రామ్ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఒవెల్ పాఠశాల సి.ఎం.డి ఆర్.వేణు, జి.ఎం మహదేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వేణు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఉన్న కొత్త ఆలోచనలు బయటకు వెలికి తీయడానికి ఇలాంటి ప్రదర్శనలు వేదిక అవుతాయన్నారు. అనంతరం మహదేవ్ మాట్లాడుతూ చంద్రయాన్–3 నింగిలోకి వదిలి భారతదేశం సాధించిన ప్రగతి గురించి ఆయన వివరించారు. ప్రిన్సిపాల్ య.రమణ నాయుడు మాట్లాడుతూ ఒకటో తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులందరూ ఈ సైన్స్ లాంచర్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇన్ఛార్జ్ ఎం.రమాదేవి, హై స్కూల్ ఇన్ఛార్జ్ ప్రసాద్ రెడ్డి, డిజిఎం శ్రీనివాస్, ఎజిఎం సునీల్, సైన్స్ కన్వీనర్ పినియల్ పాల్గొన్నారు.

## అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

ప్రజాశక్తి-కావలి రూరల్ : మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో 57వ అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని శుక్రవారం ఇన్ఛార్జ్ ఎంపిడిఒ కుమారి మహేశ్వరి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వయోజన విద్యాశాఖ ఉప సంచాలకులు మహమ్మద్ ఆజాద్ పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం అక్షర సమాజం కోసం పటిష్ట చర్యలు తీసుకుంటుందన్నారు. కార్యక్రమంలో వయోజన విద్యాశాఖ జిల్లా సిబ్బంది అసిస్టెంట్ ప్రాజెక్ట్ అధికారులు ఎం.మస్తాన్ రెడ్డి, వి.ప్రభాకర్ రెడ్డి, గణాంక సహాయకులు జి.రమణారావు, పర్యవేక్షకులు పి.రమేష్ బాబు, ఓ.నారాయణ రావు, ఎన్.కె.బాదుల్ల, జి.అంకారావు, రాజశేఖర్, రాంకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వజ్రోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-ఉదయగిరి : మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో ఆచార్య ఎన్.జి. రంగ వ్యవసాయ విశ్వవిద్యాలయం వజ్రోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణా సాగర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థి కర్షకలాపాల అధికారి డాక్టర్ బి.గోపీకృష్ణ నిర్వహించారు. ఈ సందర్భంగా మొదటి ఉపన్యాస కార్యక్రమానికి జీవవైవిధ్య చట్టం 2002 [illegible] రాష్ట్ర జీవవైవిధ్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ బండి మరియా కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి ఆయన మాట్లాడారు. అనాదిగా మానవుడు ప్రకృతిని జీవరాశులన్నిటిని నాశనం చేస్తూ తన ఉనికికే ప్రమాదాన్ని సృష్టించుకుంటున్నాడని తెలిపారు. ఇది ఇలాగే కొనసాగితే మానవ జాతి కూడా ఈ భూమిపై నుండి అంతరించి పోతుందని ప్రతి ఒక్కరూ [illegible] ప్రకృతిలోని సమస్త జీవులను రక్షించుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జి.కరుణా సాగర్ కళాశాల విద్యార్థి కర్షకలాపాల అధికారి డాక్టర్ బి.గోపీకృష్ణ విద్యార్థుల తరుపున డాక్టర్ బండి మరియా కుమార్ రెడ్డిని శాలువాలతో సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.

## అవినీతి మరకలు అంటించొద్దు : రామిరెడ్డి

ప్రజాశక్తి-కావలి : కావలి నియోజకవర్గంలో గ్రావెల్, ఇసుక మాఫియాలంటూ, కె.జె.ఎఫ్. అంటూ అవినీతి మరకలు తనకు అంటించవద్దని, తనకు సంబంధం లేని విషయాలను తాను పట్టించుకోవాల్సిన అవసరం లేదని "ఐ డోంట్ కేర్" అని కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక 37వ వార్డులోని దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు నివాసంలో ఆయన తన సహచరులైన వైసిపి నాయకులతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం ఇసుక విషయంలో ఏజెన్సీలను నియమించిందని, దానికి సంబంధించిన గుత్తేదారు కాంట్రాక్టు ప్రకారం ఇసుక తోలకాలు జరుగుతున్నాయని తెలిపారు. జగనన్న లే అవుట్లలో తోలుకునేందుకు సంబంధిత వ్యక్తులు ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకుని గ్రావెల్ తోలించుకుంటున్నారని వివరించారు. [illegible] చేశారు. చేతనైతే సాయం చేస్తే.. అంతే తప్ప దొంగ సొమ్ము తాను ఆరాట పడను అని పేర్కొన్నారు. సమావేశంలో వైసిపి నాయకులు కేతిరెడ్డి శివకుమార్ రెడ్డి, కుందుర్తి శ్రీనివాసులు, పద్మనాభ వెంకటేశ్వర్లు, పందిటి కామరాజు, పొనుగోటి అనురాధ, కనుమద్దుపతి వెంకట నారాయణ, దామిశెట్టి శ్రీనివాసులు నాయుడు, సుధీర్ నాయుడు, కనుపర్తి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేత్రదానంపై అవగాహన సదస్సు

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో 38వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాల సందర్భంగా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం నేత్రదానంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రాం మేనేజర్ డాక్టర్ శార్వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నేత్రదానం చేయడం ద్వారా చీకట్లో మగ్గుతున్న అంధులకు వెలుగునివ్వాలని ఆమె పిలుపునిచ్చారు. ఆత్మకూరు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శేషారత్నం మాట్లాడుతూ మనిషి మరణానంతరం మాత్రమే నేత్రదానం చేయవలసి ఉంటుందని తెలిపారు. మరణం సంభవించిన 6 లేదా 8 గంటల్లోపు నేత్రదానం జరపవలసి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్లు, నర్సింగ్ సూపరింటెండెంట్, తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీలో విజిలెన్స్ తనిఖీలు

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో ఉన్న నర్సరీని జిల్లా విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ సిఐ పెంచలరెడ్డి శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ తనిఖీలలో భాగంగా విజిలెన్స్ అధికారులు వస్తున్నారన్న సమాచారంతో అక్కడి నుండి నర్సరీ యజమాని పరారయ్యారు. నర్సరీకి సంబంధించిన సరైన పత్రాలు లేవని, అన్ని పత్రాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ సిబ్బందిని ఆయన ఆదేశించారు. ఆయనవెంట విజిలెన్స్ సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది ఉన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు త్వరగా ప్రారంభించాలి

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : జగనన్న గృహాలు మంజూరైన లబ్ధిదారులు త్వరగా ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని ఎంపిడిఒ ఐజాక్ప్రవీణ్ పేర్కొన్నారు. మండలంలోని మహిమలూరు సచివాలయంలో అర్హులైన పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా లబ్ధిదారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుడు తమకు కేటాయించిన ప్లాట్లలో త్వరగా ఇళ్లను కట్టడం ప్రారంభించాలని కోరారు. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నవారు ఎవరైనా ఉంటే వారికి సంబంధించిన ఇళ్లు కాంట్రాక్టర్ల ద్వారా నిర్మించడానికి ఏర్పాటు చేస్తామని తెలియజేశారు. అనంతరం [illegible] లే అవుట్ సందర్శించి అక్కడ వివిధ స్థాయిలో కట్టియున్న గృహాలను పరిశీలించి [illegible] తెలియజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పి.చంద్రశేఖర్, హౌసింగ్ ఎఇ శరత్ ఎఫ్.ఎస్, పంచాయతీ కార్యదర్శి పి.భాస్కరరావు, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## ఏపీ మోడల్ స్కూల్లో 'ఫ్రెషర్స్ డే'

ప్రజాశక్తి-కలిగిరి : స్థానిక ఏపీ మోడల్ స్కూల్లో శుక్రవారం ఫ్రెషర్స్ డే వేడుకలు ప్రిన్స్పాల్ వి.శ్రీను ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ఏపీ మోడల్ స్కూల్ కొండాపురం ప్రిన్స్పాల్ ఎస్.కె.ఖాదర్ బాషా, ఎస్ఐ పి.ప్రిన్స్పాల్ దిపుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని చేరుకోవడం కోసం ఎల్లవేళలా కష్టపడి చదవాలని సూచించారు.

## గిరిజనులకు అన్నదానం

ప్రజాశక్తి-కావలి : కొత్తగుంట ప్రణవి జ్ఞాపకార్థంగా శుక్రవారం హ్యాపీ సేవాసంస్థ ఆధ్వర్యంలో బుడమగుంట గిరిజన కాలనీలో నిరుపేద గిరిజనులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా హ్యాపీ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్. ఫనీ బాషా ప్రణవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. తదుపరి ప్రణవి తల్లి, తండ్రులు కొత్తగుంట.అశోక్, సంధ్యలను హ్యాపీ సేవాసంస్థ అభినందించింది. కార్యక్రమంలో [illegible] దేవరకొండ, కార్యదర్శి షేక్.కరీముల్లా, రాము, కొర్లా, వైభవ్, కొత్తగుంట.జితేష్, నల్లమతలా. రమేష్, కొత్తగుంట. భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందజేత

ప్రజాశక్తి-కావలి : "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమంలో భాగంగా స్థానిక 37వ వార్డులో పర్యటిస్తున్న ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డితో [illegible] 37వ వార్డు వైసిపి నాయకులు [illegible] ప్రతి కుటుంబానికి వెంటి పటంతో పాటు [illegible] శ్రీనివాసులు తమ వార్డు ప్రజలకు తమ ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు.

# ఎస్ఎఫ్ఐ నాయకుల ధర్నా

ప్రజాశక్తి-సంగం

తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లాలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకుడిపై ఎబివిపి నాయకులు చేసిన దాడిని ఖండిస్తూ శుక్రవారం స్థానిక బస్టాండ్ సెంటర్లో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఎబివిపి నాయకులకు వ్యతిరేకంగా నినాదాలు చేసి ఎబివిపి పేరుతో ఉన్న ప్లకార్డును దగ్ధం చేశారు. రెండు తెలుగు రాష్ట్రాలలోనీ యూనివర్సిటీలలో కళాశాలలో ఎస్ఎఫ్ఐకు ఉన్న ఆదరణ చూసి ఓర్వలేక ఎబివిపి ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడుతుందని విమర్శించారు. జిల్లాలో సంవత్సరానికి 15వేకు పైగా చదువు పూర్తి చేసుకొని నిరుద్యోగులుగా మారుతున్నారన్నారు. జిల్లాలో ఇప్పటికే అనేక రకాల పరిశ్రమల పేరుతో వేల ఎకరాల భూమిని ప్రభుత్వం తీసుకుందన్నారు. మేం అధికారంలోకి వస్తే మెగా డిఎస్సి ప్రతి సంవత్సరం పోలీస్

ధర్నా నిర్వహిస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

కానిస్టేబుల్ పోస్టులను గ్రూప్ 1, గ్రూప్ 2, ప్రభుత్వరంగ స్థలాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తామని ముఖ్యమంత్రి వాగ్దానాలు చేసి ఉన్నారని, వాటి ఆచూకి ఎక్కడ కనిపించడం లేదని వాపోయారు. స్థానిక సంస్థల్లో 75శాతం ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట కూడా ఈ ప్రభుత్వానికి గుర్తుకు రాలేదని పేర్కొన్నారు. జిల్లా యువత ఉపాధి లేక పక్క రాష్ట్రాలలో పోయి పని చేసుకొనే పరిస్థితి ఉందన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే పరిశ్రమ ప్రాంతంగా మారిన ముత్తుకూరు మండలం లోని పరిశ్రమల పేరుతో రైతుల నుండి ప్రభుత్వం వేల ఎకరాలు భూమిని తీసుకున్నారని తెలిపారు. నేటికీ తీసుకున్న భూమి 30శాతం మాత్రమే పరిశ్రమలు నిర్మించారని తెలిపారు. ముఖ్యమైన డిమాండ్లు జిల్లాలో నగరంలో విఆర్ విద్యాసంస్థను ప్రభుత్వమే పూర్తి బాధ్యతలు తీసుకొని నడపాలన్నారు. హాస్టల్ పర్మనెంట్ వర్కర్స్ వార్డెన్ నిర్మించాలన్నారు. ప్రభుత్వం జూనియర్ కాలేజీలలో పాఠ్యపుస్తకాలు పంపిణీ మధ్యాహ్న భోజనం అమలు చేసి కొత్తగా మంజూరు చేసిన జూనియర్ కాలేజీలను ఏర్పాటు చేయాలని తెలిపారు. పీజీలో తీసుకువచ్చిన జిఒ నెంబర్ 77 ను రద్దుచేసి విద్య జీవన అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు శ్రీహర్ష, జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, సిపిఎం నాయకులు తోక మురళి, తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే అభివృద్ధి కోసం ఉద్యమం తీవ్రతరం

ప్రజాశక్తి-బిట్రగుంట

బిట్రగుంటలో రైల్వే పరంగా ఉన్న సదుపాయాలను తగ్గిస్తే సహించబోమని ప్రజలందరి చైతన్యపరిచి భవిష్యత్తులో బిట్రగుంట రైల్వే కోసం అరెస్టులకైనా సిద్ధమేనని బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ అధ్యక్షులు షేక్ నూరుద్దీన్ అన్నారు. రిజర్వేషన్ కౌంటర్ నిలుపుదలకు నిరసనగా బోగోలు అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బిట్రగుంట రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, మండల సిఐటియు కార్యదర్శి చల్లా నరహరి, జై భీమ్ అంబేద్కర్ సేవా బత్తుల రవిచంద్ర మాట్లాడుతూ కరోనా సమయంలో రద్దు చేయబడ్డ రైలులో కొనసాగించకపోతే రైల్వేస్టేషన్ ముట్టడి చేపడతామన్నారు. పార్లమెంటు సభ్యులు ఒకటే హెచ్చరిస్తున్నామని తెలిపారు. కరోనా సమయంలో రద్దు చేయబడ్డ రైళ్లను కొనసాగించక పోయిన బిట్రగుంట్ల ఉన్న రైల్వే రిజర్వేషన్స్ సౌకర్యాన్ని తొలగించే నిర్ణయం మానుకోకపోతే పార్లమెంటు ఓట్లు నోటాకు వేస్తామని, హెచ్చరిస్తున్నామన్నారు. నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు బిట్రగుంట ప్రాంత

ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు

వ్యాపారస్తులకు, యువతకు, మహిళలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రిజర్వేషన్ కౌంటర్ ఎత్తివేస ప్రక్రియను మానుకోవాలని వినతి పత్రాన్ని స్టేషన్ మేనేజర్కు అందించారు. మెయిల్ ఫ్యాక్స్ ద్వారా జనరల్ మేనేజర్, డివిజనల్ మేనేజర్ వారికి పంపుతామన్నారు. కార్యక్రమంలో కావలి జనసేన నాయకులు సిద్ధు, బిజెపి జిల్లా నాయకులు భరత్, మండల నాయకులు నూకసాని శ్రీనివాసులు, బిట్రగుంట రైల్వే అభివృద్ధి కమిటీ సభ్యులు మెతుకు రాజేశ్వరి, అఖిల భారత మానవ హక్కుల పరిరక్షణ సమితి ప్రకాశం జిల్లా అధ్యక్షులు దాసరి సునీల్, కాంగ్రెస్ మండల నాయకులు షేక్ జహీర్, ఎస్ఆర్కె స్కూల్ ప్రిన్సిపాల్ గోపిశెట్టి శ్రీహరి, వ్యాపారస్తులు, యువకులు మహిళలు పాల్గొని సంఘీభావం తెలిపారు.

## 'ప్రజాశక్తి' వార్షికోత్సవ సంచిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

ప్రజాశక్తి 43వ వార్షికోత్సవ ప్రత్యేక సంచికను వైసిపి మండల అధ్యక్షులు, కో–ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ మావులూరు శ్రీనివాసులు రెడ్డి ఆవిష్కరించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులు, వైసిపి నేతల సమక్షంలో ఆయన ప్రత్యేక సంచికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైసిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రత్యక సంచికలను రూపొందించడంలో ప్రజాశక్తికి జనాధారణ ఉందని నేతలు కొనియాడారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ బషీర్, ఎన్ఆర్జిఎస్ ఎపిఒ జ్యోతి, కూడా ప్రజాశక్తి ముఖ్యపాత్ర పోషిస్తుందన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు గూడూరు ప్రభాకర్ రెడ్డి, డిప్యూటీ తహశీల్దార్ బషీర్, వైసిపి నేత భీమవరపు వెంకటకృష్ణారెడ్డి, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది జ్యోతి, పవన్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం నాయకులు నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

నెల్లూరు నగరంలో ముత్తుకూరు రోడ్ సెంటర్లో గల సర్వేపల్లి కాలువలో ఓ వ్యక్తి ప్రమాదవశాత్తుపడిపోయాడు. సాయంత్రం పడిపోగా పక్క రోజుదాకా పట్టించుకోలేదు. దీంతో సిపిఎం నాయకులు అక్కడకు చేరుకొని నిరసన తెలియజేశారు.ఒక మనిషి చనిపోయి ఉన్న ఎవరూ పట్టించుకోలేదని మున్సిపల్ కార్పొరేషన్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు పట్టించుకోవడంతో నిరసన తెలియజేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. దీనికి నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కాయం శ్రీనివాసులు, సుధా, అరవ కుమార్, సంపూర్ణమ్మ, పాల్గొన్నారు.

## మత్స్యకారులకు టిడిపి పెద్దపీట

ప్రజాశక్తి-ఇందుకూరుపేట

తెలుగుదేశం ప్రభుత్వంలో మత్స్యకారులకు పెద్దపీట వేసి అన్ని విధాల ఆదుకుంటామని కోవూరు టిడిపి ఇన్ఛార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి మత్స్యకారులకు భరోసానిచ్చారు. శుక్రవారం మండలంలోని సోమరాజుపల్లి గ్రామంలో మత్స్యకారులతో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు ఎదుర్కొంటున్న సమస్యలను గూర్చి మత్స్యకారులతో చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తమ వద్దకు మత్స్యకారులకు సంబంధించి అనేక సమస్యలు వచ్చాయని వాటిని అన్నింటినీ దృష్టిలో ఉంచుకుని 2024 టిడిపి ప్రభుత్వం ఏర్పాటైన అనంతరం తమ నాయకుడు చంద్రబాబు నాయుడుతో చర్చించి తమ నియోజకవర్గంలోని మత్స్యకార గ్రామస్తుల కష్టాలను తీరుస్తామన్నారు. మత్స్యకారులు అమాయకపు వ్యక్తిత్వంతో నీతికి నిజాయితీకి మారుపేరు గాంచిన వారిని కొనియాడారు. అలాంటి మత్స్యకారులను ప్రస్తుత వైసిపి ప్రభుత్వంతో మత్స్యకారులు తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం మత్స్యకారులను చిన్నాచూపు చూస్తుందన్నారు. కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, కార్యనిర్వాక కార్యదర్శి చెంచు కిషోర్ బాబు, టిడిపి పార్లమెంటరీ మత్స్యకార అధ్యక్షులు పామంజి శేషయ్య, బుచ్చంగారి రమేష్, రామాని నారాయణ, కటారి బాబు తదితరులు పాల్గొన్నారు.

# 'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-సంగం

సంగం బిట్–3 సచివాలయం పరిధిలో శుక్రవారం ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విచ్చేసిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డికి స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్థానిక ఆలయంలో ఎంఎల్ఎ మేకపాటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రతి గడపకు వెళ్లిన ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వారికి అందచేసిన సంక్షేమ పథకాలను వివరిస్తూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రారంభించిన అనంతరం నియోజకవర్గంలో 93 సచివాలయాల్లో 78 సచివాలయాల్లో కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. సంగం మండలంలోని 13 సచివాలయాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్ల సహకారంతో విజయవంతంగా

మాట్లాడుతున్న ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్రెడ్డి

పూర్తి చేసినట్లు తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజలు తెలిపిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతున్నట్లు వివరించారు. అర్జీ స్వీకరించిన అనంతరం దానికి ఒక గ్రీవెన్స్ నెంబరు అందచేసి ఆ సమస్య పరిష్కారమయ్యేంత వరకు ఎంఎల్ఎ కార్యాలయ సిబ్బంది, అధికారులు, సచివాలయ సిబ్బంది బాధ్యత వహిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జెడ్పిటిసి రావుల లక్ష్మి, వైసిపి మండల కన్వీనర్ శంకర్ రెడ్డి, నాయకులు, రఘునాథ్ రెడ్డి, గృహ సారథుల కన్వీనర్ మల్లికార్జున రెడ్డి, సొసైటీ అధ్యక్షులు శివకుమార్ రెడ్డి, వాసుదేవ రెడ్డి, చంద్రా రెడ్డి, దువ్వూరు సొసైటీ అధ్యక్షులు మధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి పాలనలో ఎస్టిలకు అన్యాయం

ప్రజాశక్తి-కావలి

మాట్లాడుతున్న నాయకులు

కావలి నియోజకవర్గ టిడిపి ఇన్ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశాను సారం టిడిపి కార్యాలయంలో శుక్రవారం రాష్ట్రంలో "వైసిపి పాలనలో ఎస్టిలపై జరుగుతున్న అన్యాయాలపై" రాష్ట్ర పార్టీ కార్యదర్శి మొగిలి కల్లయ్య ఆధ్వర్యంలో పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మొగిలి కల్లయ్య మాట్లాడుతూ వైసిపి దారుణాలను అన్యాయాలను ప్రశ్నించిన టిడిపి ఎస్టిసెల్ రాష్ట్ర అధ్యక్షులు దారునాయక్ పై అన్యాయంగా పెట్టిన అక్రమ కేసులు తక్షణమే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో గిరిజనులకు జరుగుతున్న అక్రమాలను, అన్యాయా లను అడిగిన వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటని, ఆయన ప్రశ్నించారు. రాజకీయంగా ఎదుగుతున్న ఎస్టి నాయకులపై ఎందుకు ఇంతకక్ష సాధింపు ధోరణిలో వైసిపి నాయకులు ప్రవర్తిస్తున్నా రని మండిపడ్డారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన మేనిఫెస్టో చూసి, వైసిపి నాయకుల్లో భయం మొదలైందన్నారు. రైతులు, మహిళలు, యువత, అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకొని ఈ మేనిఫెస్టోను ప్రవేశపెట్టారని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడికి వస్తున్న ప్రజాదరణను చూసి ఓర్వలేక ఇటువంటి చర్యలను చేపడుతున్నార న్నారు. వైసిపి నాయకుల నీచ సంస్కృతికి ఇదే నిదర్శనమని తెలిపారు. ప్రశాంతంగా ఉన్న రాష్ట్రంలో సమస్యలు సృష్టిస్తూ, వైసిపి పాలనా పరమైన లోపంలో మునిగి పోయిందన్నారు. అనంతరం కావలి పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు మాట్లాడుతూ ఎస్సి ఎస్టిలను చంపి తింటున్న సంస్కృతిని జగన్మోహన్ రెడ్డి స్థాపించారని, ఇటువంటి చర్యలను ఇకనైనా ఆపాలని, లేకుంటే టిడిపి చేపట్టబోయే కార్యక్రమాలకు పూర్తి బాధ్యత వైసిపి నాయకులే వహించవలసి వస్తుందని హెచ్చరించారు. సమావేశంలో కావలి రూరల్ మండలం ఎస్టి విభాగం అధ్యక్షులు పేరం రవిబాబు, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పూడిపర్తి మురళి, 16వవార్డు పార్టీ ప్రధానకార్యదర్శి మొగిలి విజయకుమార్, గిరిజన నాయకులు పాలకుర్తి బాలరాజు, నాయకులు కోవూరు వెంకటనారాయణ, కోవూరు సునీల్, వేణు, వెంకట్రావు పాల్గొన్నారు.

## జాతీయ సమావేశాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ సమావేశాలను జయప్రదం చేయాలని మండల నాయకులు మారుబోయిన రాజా సూచించారు. ఈ నెల 15,16,17 తేదీలలో నెల్లూరు జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న భవన నిర్మాణ కార్మిక సంఘం జాతీయ సమావేశాలను పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని పేడూరులో పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ జాతీయ సమావేశాలను పురస్కరించుకొని ఈ నెల 14 సాయంత్రం 4 గంటలకు విఆర్ కాలేజ్ గ్రౌండ్ నుండి ముత్తుకూరు గేట్ సెంటర్ వరకు భారీ ర్యాలీ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల నాయకులు బండి శౌరి, ఈపూరు లక్ష్మయ్య, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

## టిడిపి మోసాలపై అప్రమత్తం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పాల్పడే మోసాల పట్ల అ ప్రమత్తంగా ఉండాలని వైసీపీ రాష్ట్ర కార్యదర్శి, విజయ డెయిరీ మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మండలంలోని పోట్లపూడిలో వాలంటీర్లు, గృహ సారథులతో ప్రత్యేక సమావేశం జరిగింది. మండల కన్వీనర్ తలమంచి సురేంద్ర బాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశంలో గృహ సారథులు, వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## భోజనం రుచికరంగా వండాలి

ప్రజాశక్తి-ఉదయగిరి

విద్యార్థుల హాజరు సంఖ్యను బట్టి తగు మోతాదులో పప్పు, నూనె వస్తువులతో మధ్యాహ్న భోజనం తయారు చేయాలని మండల విద్యాశాఖ అధికారి షేక్ మస్తాన్ వలీ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దాసరపల్లి పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో జరుగుతున్న జగనన్న మనబడి నాడు–నేడు పనులను పరిశీలించారు. నాడు–నేడు పనులలో నాణ్యమైన వస్తువులను వాడుతూ నాణ్యతతో త్వరగా పనులు పూర్తి చేయాలన్నారు. పూర్తయిన కాంక్రీట్ పనులకు ప్రతిరోజు ఉదయం సాయంత్రం పూట వాటర్తో క్యూరింగ్ చేయాలని ఆదేశించారు. నాడు–నేడు రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేస్తూ ముఖ్యంగా ప్రతి పనికి తీర్మానాల రిజిస్టర్, నగదు రిజిస్టర్లో తీర్మానాలు రాసి నాడు–నేడు కమిటీ సభ్యులతో సంతకాలు చేయించాలని తెలియజేశారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రతిరోజు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనాన్ని రుచికరంగా తయారు చేయాలన్నారు. విద్యార్థుల హాజరు సంఖ్యను బట్టి పప్పు, నూనె ఇతర వస్తువులు వేసి రుచికరంగా కూరలు తయారు చేయవలెనని తెలియజేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సాబిరా బేగం, ఉపాధ్యాయులున్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

ప్రజాశక్తి-ఉదయగిరి

బిఎల్ఒలు బాధ్యతగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని నియోజకవర్గ రిటర్నింగ్ అధికారిని జి.సువర్ణమ్మ హెచ్చరించారు. శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఒలతో ఆమె సమీక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నిబంధనలకు లోబడి చేర్పులు మార్పులు తొలగింపు ఓట్లు పక్కాగా నిర్వహించాలన్నారు. మరణాలు శాశ్వత వలస ఓటర్లకు నోటీసులు జారీ చేయాలన్నారు. ఒకే కుటుంబంలో ఉన్న ఓట్లన్నీ ఒకే బూతులో ఉండేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. రోజువారీ నివేదికను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. విధుల్లో అలసత్వం వహిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎఇఆర్ఒ జగదీష్ బాబు, బిఎల్ఒలు పాల్గొన్నారు.

## తండ్రిని వద్దన్న కుమారుడిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి



స్థానిక దొడ్లవారి వీధిలో స్వగృహంలో నివసిస్తూ ఇంటిని చిన్నకొడుకు, గ్రంధి శ్రీనివాసులుకు రాసిచ్చి, అదే ఇంట్లో ఒక భాగంలో ఉంటున్న తండ్రి గ్రంధి వెంకయ్యను పోషించ కుండా నిరాదరణకు గురిచేసిన కుమారుడిపై చర్యలు తీసుకోవాలని కావలి ఎల్డర్స్ క్లబ్ వారు ఆర్డిఒకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంధి శ్రీనివాసులు పెట్టే బాధల గురించి వెంకయ్య 'ఎల్డర్స్ క్లబ్' నిర్వాహకులను ఆశ్రయించినట్లు తెలిపారు. తన గోడు వెళ్లబుచ్చుకోగా, గౌరవాధ్యక్షులు, దుగ్గిశెట్టి బాలయ్య, అధ్యక్ష, కార్యదర్శులు జెబిఎమ్ నాయుడు, గోపీకృష్ణ, ఉపాధ్యక్షులు సి.శారద, కార్యవర్గ సభ్యులు పార్వతీశంకర్, విద్యావతి తదితర సభ్యులు గ్రంధి శ్రీనివాసులు, అతని తండ్రి గ్రంధి వెంకయ్యలను పిలిచి కూర్చొనబెట్టి కౌన్సిలింగ్ చేశారన్నారు. శ్రీనివాసులు ఎల్డర్స్ క్లబ్ వారి సూచనల మేరకు 2021 జూలై నెల నుండి తన తండ్రి పోషణ నిమిత్తం తన వంతుగా తండ్రి వెంకయ్యకు ప్రతినెలా రెండవ తేదీ రూ.5వేలు ఇస్తాననీ, తన ఇల్లు అమ్మిన పక్షంలో, వేరొకబాడుగ ఇల్లు తీసుకుంటే, దాని అద్దె చెల్లిస్తానని, లిఖిత పూర్వక హామీ ఇచ్చాడని తెలిపారు. కానీ, సదరు శ్రీనివాసులు తనమాట బాధ్య తను తప్పి, నాలుగు నెలలుగా వెంకయ్య పోషణ బాధ్యతను తప్పించుకుని తిరుగుతున్నారన్నారు. క్లబ్ సభ్యులు అడిగితే "తానిక ఇవ్వనని" చెప్పినట్లుగా శుక్ర వారం ఆర్డిఒ వి.కె. శీనా నాయక్ను కలిసి ఫిర్యాదు చేశామని తెలిపారు. గ్రంధి శ్రీనివాసులు తమ క్లబ్ కు వ్రాసిచ్చిన హామీ పత్రాన్ని కూడా సమర్పించి, 80 ఏళ్ల వృద్ధ తండ్రిపై బాధ్యతా రహితంగా వ్యవహ రించిన శ్రీనివాసులును పిలిపించి తగుచర్యలను డివిజనల్ మేజిస్ట్రేట్గా, జాయింట్ కలెక్టర్గా తీసుకోవాలని కోరారు.

## రైతులకు శిక్షణ

మాట్లాడుతన్న శైలజకుమారి

ప్రజాశక్తి-సంగం : మండల కేంద్రంలో ఆత్మ వారి సౌజన్యంతో శుక్రవారం రైతులకు మండల స్థాయి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వనరుల కేంద్రం, నెల్లూరు వ్యవసాయ అధికారి ఈ.శైలజ కుమారి మాట్లాడుతూ రబీ సీజన్లో ఎన్ఎల్ఆర్–34449, ఎన్ఎల్ఆర్–3354, ఎన్ఎల్ఆర్–40024, ఎన్ఎల్ఆర్ –3238, ఎన్ఎల్ఆర్–40054, బిపిటి–5204, ఆర్ఎన్ఆర్–15048 రకాలని సాగు చేసుకోవాలని తెలిపారు. విత్తనం కొన్న వెంటనే మొలక శాతం నిర్ధారించుకోవాలని, విత్తనం విత్తే సమయంలో విత్తన శుద్ధి తప్పనిసరిగా చేసుకోవాలని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం, నెల్లూరు, పంటల ఉత్పత్తి విభాగ శాస్త్రవేత్త డాక్టర్ కె.కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ వరి, వేరుశనగ పంటలలో ఎరువులు, కలుపు యాజమాన్య పద్ధతులను వివరించారు. జిల్లా వనరుల కేంద్రం, వ్యవసాయ అధికారి బి.శ్రీనివాస చక్రవర్తి మాట్లాడుతూ మట్టి పరీక్షలు కచ్చితంగా చేయించుకోవాలన్నారు. మట్టి నమూనా సేకరణ పద్ధతి, పచ్చి రొట్ట ఎరువుల ప్రాముఖ్యత, వాటి అవశ్యకత గురించి సంగం మండల వ్యవసాయ అధికారి ఎన్.శ్రీహరి తెలియజేశారు. కార్యక్రమంలో మండల రైతులు, విఎఎలు పాల్గొన్నారు.

## టిడిపి మండల కార్యవర్గ సమావేశం

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం టిడిపి కార్యాలయంలో శుక్రవారం మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలను గ్రామాలలో వాడవాడకు బూత్ కమిటీలు కార్యకర్తల ద్వారా ప్రజలకు తెలియజేసే కార్యక్రమాన్ని చేపడతామన్నారు. కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్.సుదీర్ బాబు, మాధవరావు, ఆవుల సురేష్, అన్నంగి ఆదిశేషయ్య, పుట్ట సుబ్బారావు, పైడి హర్ష, గద్దె కొండయ్య, శ్రీనివాసులు, సుబ్బారావు, మండలంలోని నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసిపి పాలనలో రక్షణ కరువు

ప్రజాశక్తి-కలిగిరి

జగన్ మోసకారి పాలనలో అన్ని వర్గాలకూ అన్యాయమే జరిగిందని, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ లేకుండా పోయిందని, సంక్షేమ పథకాలను సంక్షోభంలోకి నెట్టారని మండల టిడిపి అధ్యక్షుడు బిజ్జం వెంకట కృష్ణారెడ్డి ధ్వజమెత్తారు. శుక్రవారం మండలంలోని పోలంపాడు పంచాయతీలో క్లస్టర్ ఇంచార్జీ కల్లూరు చంద్రమౌళి, సర్పంచ్ రేష్మ అధ్వర్యంలో ఆయన బాబు షూరిటీ– భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి మినీ మేనిఫెస్టోపై ప్రచారం చేశారు. చేతి వృత్తిదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కల్లూరు చంద్రమౌళి మాట్లాడుతూ మన నియోజకవర్గ ఇన్ఛార్జి బొల్లినేని వెంకట రామారావు జ్వరంతో బాధపడుతున్నందున కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని తెలిపారు. ఆయన త్వరగా కోలుకోవాలని కార్యక్రమాలలో పాల్గొనాలన్నారు. జగన్ పాలనలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. జగన్కు దోచుకోవడం పై ఉన్న శ్రద్ధ.. బలహీనవర్గాల సంక్షేమంపై ఏదని ప్రశ్నించారు. చంద్రబాబు సిఎంగా ఉన్న సమయంలో బీసీ కులాలకు ఆదరణ పథకం కింద పనిముట్లు అందించి ఆదుకున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో బలహీనవర్గాల పరిస్థితి దారుణంగా తయారైందని, చేనేత, నాయీ బ్రహ్మణులు, రజకులు అందరూ సంక్షేమానికి దూరమయ్యారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. సంపదన సృష్టించి ప్రజలకు పంచే సామర్థ్యం చంద్రబాబుకే ఉందని తెలిపారు. కార్యక్రమంలో యూనిట్ ఇన్ఛార్జులు ఊసా మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శి కాకు మహేష్, బి.వెంకటేశ్వర్లు, కాకు రోశయ్య, అల్లూరి వెంకట సుబ్బయ్య, రాజశేఖర్ జీ శ్రీనివాసులు, వి. వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

## సీజనల్ వ్యాధులు - జంక్ఫుడ్పై అవగాహన

ప్రజాశక్తి-కావలి

స్థానిక గాయత్రి నగర్లోని నలంద ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం జెవివి జిల్లా నాయకులు పాపిశెట్టి.జానకిరామ్ అధ్యక్షతన సీజనల్ వ్యాధులు – జంక్ఫుడ్పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కావలి పట్టణ ప్రముఖ డాక్టర్ పి.శివప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు తినుబండారాలుగా పిజ్జాలు, బర్గర్లు, నూడిల్స్, తదితర జంక్ (ప్రిజర్వ్డ్ ఫుడ్స్) పదార్థాలు తీసుకుంటున్నారని తెలిపారు. వీటిని ఎక్కువ కాలం

మాట్లాడుతున్న డాక్టర్ శివప్రసాద్

నిల్వచేసేందుకు వాడే కెమికల్ విద్యార్థులకు హాని కలుగజేస్తున్నాయని, వీటికి బదులుగా ఇంటి వద్ద అమ్మ వండే కమ్మని ఆహారపదార్థాలు తీసుకొని ఆరోగ్యం పరిరక్షించు కోవాలని సూచించారు. సీజనల్ వ్యాధులు–ఆరోగ్య పరిరక్షణ, ఇటీవల షార్ సైంటిస్టులు చంద్రునిపైకి పంపిన చంద్రయాన్–3 మొదలైన అంశాలపై విద్యార్థులు మాట్లాడినందుకు జెవివి సభ్యులు అభినందించారు. కార్యక్రమంలో నలంద హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు ఉమారెడ్డి, కావలి పట్టణ జెవివి కోశాధికారి టి.సుబ్బరామ శర్మ, ఉపాధ్యక్షులు కందికట్టు నారాయణ, సి.కల్లయ్య, కార్యదర్శి గుణకల.శివయ్య, కార్యవర్గసభ్యులు ఎం.వి.ఎన్.ప్రసాద్ (రిటైర్డ్ లెక్చరర్), ఉపాధ్యాయులున్నారు.

**CHANGE OF SURNAME**

I, GODAVARTHI SRI MOUNIKA (Before marriage) wife of KONATHALAPALLI SUNIL KUMAR, Resident of D.No 5/17, Prakash Nagar, Stonehousepet, NELLORE City, SPSR Nellore Dt., is hereby declare that I have changed my surname as

KONATHALAPALLI SRI MOUNIKA

(after marriage)

hereafter call all purpose in future.

**In The Court The III Addl. District Judge : Nellore**
**E.P.No. 966 / 2021**
**Arbitration Case No. 360 / 2020**

**M/s. Shriram City Union Finance Ltd,** Branch office at Nellore-2, Rep.by its GPA Sri. P. Ravindra - Award - Holder

Vs

1. **Annamayya Fire Protection Company,** Rep.by its Prop: **Ande Venkata Ramanaiah,** and 2 others - J.D.Rs

**Notice**

To,
JDR-1. **Annamayya Fire Protection Company,** Rep.by its Prop: **Ande Venkata Ramanaiah,** D.No.26-1-30, 1st Floor, Gandhi Nagar, 2nd Line,Nellore, Nellore (Dt).

పై నెంబరున అవార్డు హోల్డర్ 1వ జె.డి.ఆర్. తాలూకు స్థిరాస్తిని జప్తు చేయమని కోరుతూ పై తెలిపిన కోర్టులో ఇ.పి. దాఖలు చేసియున్నారు. సదరు ఇ.పి.లో మీకు ఆర్డర్ 21, రూల్54 (1ఎ) నోటీసు నిమిత్తం **తే18–09–2023ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ పైన తెలిపిన కోర్టులోహాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

**వి.జయరామారావు,** బి.ఎ., బి.ఎల్.,
అవార్డు హోల్డర్ తరపు అడ్వకేట్, నెల్లూరు.